క్లుప్తంగా

గండిచెరువు అభివృద్ధికి నిధులివ్వండి

ఎమ్మెల్యే మంచిరెడ్డికి గ్రామస్తుల వినతి



ఎమ్మెల్యే మంచిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

అబ్దుల్లాపూర్‌మెట్: గండిచెరువు గ్రామానికి మంజూరు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరుతూ మాజీ సర్పంచ్ పూజారి చక్రవర్తిగౌడ్ సోమవారం ఎమ్మెల్యే మంచిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. శ్రీరంగనాథస్వామి కల్యాణ మండపం, ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి గ్రామం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం బీఆర్ఎస్ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డిని కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

తలకొండపల్లి: ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని ఆమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చుక్కాపూర్‌కు చెందిన శేఖర్‌కు రూ.60,000, లావణ్యకు రూ.24,000 సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరయ్యాయి. సోమవారం శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చుక్కాపూర్‌లో చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ మల్లారెడ్డి, మల్లేశ్, శ్రీను, శ్రీధర్, కుమార్‌రెడ్డి, శ్రీకాంత్, నర్సింహ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆమనగల్లు: పాలమూర్ రెడ్డి సేవాసమితి 2023 క్యాలెండర్‌ను మండల పరిధిలోని ఆకుతోటపల్లి గ్రామంలో సంఘం మండల అధ్యక్షుడు కాయితిచెన్నారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు.. సూదినిరాంరెడ్డి, మోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్వరావు, నర్సింహారెడ్డి, కొండల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జంగారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, భగవాన్‌రెడ్డి ఉన్నారు.

మాజీ ఎంపీటీసీ మృతి

ఇబ్రహీంపట్నం రూరల్: ఎంపీపటేల్‌గూడ మాజీ ఎంపీటీసీ పాతూరి రాజలింగం గౌడ్ (61) సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. రాజలింగం గౌడ్ స్వగ్రామం ఆదిబట్ల మున్సిపాలిటీ ఎంపీపటేల్‌గూడ. ప్రజలకు ఎంతో సేవలందించి సౌమ్యుడిగా కాంగ్రెస్ పార్టీలో పనిచేశాడు. ఆయన మృతికి కాంగ్రెస్‌పార్టీతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు సంతాపం తెలిపారు. స్వగ్రామంలో అంత్యక్రియలు జరిగాయి.

18న సర్వసభ్య సమావేశం

తలకొండపల్లి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 18న ఉదయం 10.30 గంటలకు మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీకాంత్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకాగలరని కోరారు.

తవ్విన రోడ్డును తిరిగి నిర్మించాలి



కమలానగర్‌లో రోడ్డును తవ్వి వదిలేసిన దృశ్యం

వనస్థలిపురం: డ్రైనేజీ పైప్‌లైన్ పనుల కోసం తవ్విన రోడ్డును తిరిగి నిర్మించాలని కమలానగర్ కాలనీవాసులు కోరుతున్నారు. హయత్‌నగర్ డివిజన్ కమలానగర్ కాలనీ రోడ్డు నంబర్.17లో ఏడాది క్రితం పైప్‌లైన్ పనుల నిమిత్తం రోడ్డును తవ్వారు. అయితే పైప్‌లైన్ వేసి ఏడాది గడుస్తున్నా రోడ్డును తిరిగి నిర్మించక పోవడంతో ఆ దారిన వెళ్లే కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును తిరిగి నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఓపెన్ జిమ్‌పై నిర్లక్ష్యం



శ్రీరామ్‌కాలనీలోని ఓపెన్ జిమ్ ఏరియాలో పెరిగిన పిచ్చిమొక్కలు

- ఆరు నెలలుగా ప్రారంభానికి నోచుకోని వైనం
- ఆవరణలో పెరుగుతున్న పిచ్చిమొక్కలు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి తుర్కయంజాల్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో రూ.7లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభానికి నోచుకోవడం లేదు. జిమ్ చేయడానికి అవసరమైన పరికరాలు అన్ని ఏర్పాటు చేసినప్పటికీ.. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా అవి పాడైపోయే పరిస్థితి నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. జీహెచ్ఎంసీతో పాటు, మున్సిపాలిటీల్లోను ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. పార్కులు, ఖాళీ స్థలాల్లో ప్రకృతిని ఆస్వాదిస్తూ కసరత్తులు చేసే అవకాశం ప్రజలకు కల్పించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా శ్రీరామ్‌నగర్ కాలనీలో ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసింది.

అపరిశుభ్ర వాతావరణం..

ఓపెన్ జిమ్‌లో పరికరాలను బిగించి దాదాపు 6 నెలలు గడుస్తున్నా ప్రజలకు అందుబాటులోకి తీసుకురాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓపెన్ జిమ్ ఏరియాలో పిచ్చిమొక్కలు పెరిగి అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఓపెన్ జిమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

అందరికీ అందుబాటులో..

భారీ బరువులు ఎత్తడం, వేగంగా పరుగులు తీయడం, లాగడం వంటి కసరత్తులను ఓపెన్ జిమ్‌లో ఏర్పాటు చేయలేదు. తేలికపాటి, సాధారణ వ్యాయామానికి ప్రాధాన్యమిస్తూ పరికరాలను ఏర్పాటు చేశారు. గృహిణులు, యువత, పిల్లలు అందరికీ అందుబాటులో సులువుగా ఉండేలా కసరత్తులు చేసే పరికరాలను ఏర్పాటు చేశారు. అబ్డామినల్ రైడర్, వర్టికల్ షోల్డర్, ఫుల్‌లెగ్ ఎక్స్‌టెన్షన్, కర్ల్‌మిషన్లు, షోల్డర్ ట్విస్టర్లు, పుల్‌చైర్స్, చెస్ట్ పుష్ మిషన్లతో పాటు పలు పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అందిరికీ అనువుగా ఉంది.

> **అందుబాటులోకి తీసుకువస్తాం**
>
> 
>
> ఓపెన్ జిమ్ పనులు పూర్తి అయిన మాట వాస్తవమే. దాని చుట్టూ ప్రహరీ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలనేది పాలకవర్గం ఉద్దేశం. అందులో భాగంగానే రూ.5 లక్షల అంచనా వ్యయంతో ప్రహరీ నిర్మాణం చేపట్టేందుకు నివేదికను రూపొందించాం. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.
>
> – మంగమ్మ, కౌన్సిలర్, తుర్కయంజాల్

తిరుగులేని శక్తిగా బీఆర్ఎస్



మంచిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

మంచాల: జిల్లాలలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా మార్చాలని ఆ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం మంచాల మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నారి యాదయ్య ఆధ్వర్యంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపట్టుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకొనిపోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరినవారిలో.. శ్రీశైలం, యాదయ్య, సత్తయ్య, శ్రీను, జంగయ్య, వెంకటేష్, శ్రీను, రవి, గణేష్, విష్ణు, రాజు, యాదయ్య, దశరథ ఉన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, మంచాల పీఏసీయస్ చైర్మన్ పుల్లారెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా నాయకుడు జంగారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు జానయ్యగౌడ్, రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఇబ్రహీంపట్నం రూరల్: కుర్మ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ నియోజకవర్గంలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడలో కొంగరి జంగయ్య మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదిబట్ల మున్సిపాలిటీలోని ఎంపీపటేల్‌గూడకు చెందిన మాజీ ఎంపీటీసీ పాతూరి రాజలింగం గౌడ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న క్యామ మల్లేశ్.. ఆయన మృతదేహానికి నివాళి అర్పించారు. ఆదిబట్లలోని పోచమ్మ మృతికి సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆదిబట్ల మున్సిపాలిటీకి చెందిన సత్తయ్య మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ గణేశ్



సంతకాలు సేకరిస్తున్న బీఎస్పీ నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్: జనాభా దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీఎస్పీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోళ్ల గణేశ్, మహేశ్వారీ డిమాండ్ చేశారు. బీఎస్పీ అధినేత్రి మాయవతి జన్మదిన వేడుకలను ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బీసీలకు చట్టసభల్లో 52 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ కోటి సంతకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యా, వైద్యం, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు జనాభా ప్రకారం అవకాశాలు కల్పించాలని కోరారు. అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి గోపగల్ల దాస్, కోశాధికారి కొండ్రు రఘుపతి, నాయకులు శాంత, మచ్చ మహేందర్, శ్రీనివాస్, జగన్, ప్రహ్లాద్, సైదులు, జగదీష్, కిషన్, గణేష్, గణేష్, సుధాకర్, కార్తీక్ పాల్గొన్నారు .

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

- విధి కన్నెర్ర చేయడంతో కుమారుడి అదృశ్యం, కూతురు మృతి
- అనారోగ్యంతో రోడ్డుపాలైన దంపతులు



బస్టాప్‌లో దీనావస్థలో ఉన్న గుర్రం వెంకటేశ్

చంపాపేట: చదువుకు తగ్గ చిన్నపాటి ఉద్యోగం.. ఉన్నత చదువు చదివిన భార్య.. ఆ దంపతులకు ఇద్దరు సంతానం.. చీకూచింతా లేని జీవితం.. విధి కాస్తా కన్నెర్ర చేసింది. ఇంకేముంది పిల్లలిద్దరిలో కూతురు అనారోగ్యంతో మృతి చెందగా కుమారుడు అదృశ్యం అయ్యాడు. దంపతులిద్దరికీ అనారోగ్య సమస్యలు వెంటాడటంతో ఉద్యోగం కాస్తా ఊడింది. ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో భార్యాభర్తలిద్దరికీ బస్టాప్ దిక్కైంది. ఆత్మాభిమానాన్ని పక్కన పెట్టి ప్రయాణికులు చేసే దానాలతోనే అర్ధాకలితో ఉంటూ ఆపన్న హస్తాల కోసం ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెలితే.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల కేంద్రానికి చెందిన కడు పేద కుటుంబీకుడు గుర్రం వెంకటేష్, రమ దంపతులు. వెంకటేష్ ఇంటర్మీడియట్, భార్య రమ డిగ్రీ పూర్తి చేసింది. గత పదిహేడేళ్ల క్రితం వీరు ఉపాధినెతుక్కుంటూ నగరానికి వచ్చి కర్మన్‌ఘాట్‌లో ఉంటుండే వారు. దంపతులిద్దరూ సెక్యూరిటీ ఏటీఎంల ముందు గార్డులుగా ఉద్యోగాలు చేస్తూ చీకూచింత లేకుండా కాలం వెళ్లదీస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం. వీరి కుటుంబంపై విధి కన్నెర్ర చేసింది. కుమారుడు మూడేళ్ల వయసులోనే ఇంటిముందు ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. కూతురును అల్లారు ముద్దుగా పెంచుతూ ఇంటర్ వరకు చదివించారు. ఆమె కూడా అనారోగ్యంతో అకస్మాత్తుగా మృతి చెందింది. వెంకటేష్‌కు కీళ్ల సంబంధ వ్యాధి రావడంతో అడుగు తీసి అడుగు వేయలేని స్థితికి చేరాడు. ఉన్న చిన్నపాటి ఉద్యోగం కాస్తా ఊడింది. భర్త దీనావస్థను చూడలేని రమ తనకున్న ఉద్యోగం కాస్తా వదిలేసి వెంకటేష్‌కు సపర్యలు చేయసాగింది. ఉపాధి కరువై చేతిలో చిల్లి గవ్వ లేకపోవడంతో ఇంటి అద్దెను చెల్లించలేక దంపతులిద్దరూ గత రెండు నెలల నుంచి కర్మన్‌ఘాట్ చౌరస్తాలోని బస్టాప్‌లో తలదాచుకుంటున్నారు. ఆత్మాభిమానాన్ని వదిలి ప్రయాణికులను యాచించి అర్ధాకలితో అలమటిస్తున్నారు. వైట్ రేషన్ కార్డు, ఓటర్ ఐడి ఉన్నప్పటికీ తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ది చేకూరలేదని, దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సాయం చేయాలంటూ వారు అభ్యర్థిస్తున్నారు. సాయం చేయాలనుకునే వారు సెల్ 8465907529 నంబర్‌లో సంప్రదించాలని వారు కోరుతున్నారు.



తలకొండపల్లి: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలో భక్తులు



మంచాల: విజేతలకు బహుతులు ప్రదానం చేస్తున్న నాయకులు



ఆమనగల్లు: ముగ్గు వేస్తున్న చిన్నారులు



కడ్తాల్: వేడుకలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు

సంక్రాంతి సంబురాలు

సంక్రాంతి, కనుము సంబురాలను కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఆది, సోమవారాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇళ్ల ముంగిట మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. చిన్నారులు, యువకులు పతంగులు ఎగురవేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్:



కడ్తాల్: మహిళలతో కలిసి ముగ్గు వేసిన జెడ్పీటీసీ అనురాధ

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం

ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి భానుప్రసాద్

బడంగ్‌పేట్: ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటం చేస్తామని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి భానుప్రసాద్ అన్నారు. సోమవారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడలో జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భానుప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఎంసీపీఐ పార్టీ నుంచి అభ్యర్థిని బరిలో నిలిపేందుకు కార్యకర్తలను సిద్ధ చేస్తున్నామని వెల్లడించారు. గ్రామం నుంచి డివిజన్ స్థాయి వరకు కమిటీలు వేసి బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైఖ్య బాలాపూర్ మండల కార్యదర్శిగా పి.వరుణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సహాయ కార్యదర్శిగా వి.శ్రీకాంత్‌ను ఎంపిక చేశారు. కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి బి.సుజాత, నాగేంద్రమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

పల్లెల్లో ఉత్సాహంగా క్రీడోత్సవాలు



కడ్తాల్: విజేత జట్టుకు షీల్డ్ అందజేస్తున్న అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్



ఇబ్రహీంపట్నం రూరల్: పోటీలను ప్రారంభిస్తున్న మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి

మంచాల: గ్రామాల్లో సంక్రాంతి క్రీడోత్సవాలు జోరుగా సాగుతున్నాయి. రాజకీయ పార్టీలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో క్రీడోత్సవాలు నిర్వహించారు. సోమవారం లోయపల్లిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేత..

కడ్తాల్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల పరిధిలోని గానుగుమార్లతండాలో ముగ్గులపోటీలతో పాటు, క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఆయా పోటీల్లో విజేతలకు వెండి, నగదు బహుమతులను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అందజే శారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శారధ పాండునాయక్, డైరెక్టర్ సేవ్యానాయక్, వార్డు సభ్యులు శ్రీనునాయక్, నాయకులు భీమన్, లక్పతినాయక్, శంకర్‌నాయక్, టిక్‌లాల్, రాజు, శక్రు, శ్రీను, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు వాణిశ్రీ ఉన్నారు.

అంతారంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని అంతారంలో యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఏపీఎల్–9 క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. విజేతలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎంపీపీ శ్రీనివాసయాదవ్ బహుమతులు అందించారు. అదేవిధంగా వైఎస్సార్‌టీపీ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి చీమర్ల అర్జున్‌రెడ్డి అంతారం గ్రామంలోని ముగింపు క్రీడా పోటీల్లో పాల్గొన్ని విజేతలకు బహుతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు.. అర్జున్‌రెడ్డి, రాములు, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య, యాదగిరి, మహేష్, నరేష్, కృష్ణ, కుమార్, నరసింహ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

ముగింపు దశకు పోటీలు..

యాచారం: సంక్రాంతి పండుగను పురష్కరించుకుని గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. నందివనపర్తి, మొండిగౌరెల్లి, నక్కర్త మేడిపల్లి, చింతపట్ల, యాచారం తదితర గ్రామాల్లో నాలుగైదు రోజుల నుంచి నిర్వహించిన పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఒక్కో గ్రామంలో మొదటి బహుమతికి రూ. 25 వేలు, రెండో బహుమతి రూ.15 వేలు, మూడో బహుమతి రూ.10 వేల చొప్పున నిర్ణయించారు. నగదుతో పాటు ట్రోఫీలను కూడా అందజేశారు.

(16ఐబిఆర్16: యాచారం: ట్రోఫీలతో క్రీడాకారులు, నిర్వాహకులు

విజేతలకు బహుమతులు అందజేత..

తలకొండపల్లి: గెలుపు ఓటములను సమాన దృష్టితో చూడాలని ఎంపీపీ నిర్మల, సర్పంచ్ వరలక్ష్మి అన్నారు. మండల పరిధిలోని జంగారెడ్డిపల్లిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు సోమవారంతో ముగిశాయి. విజేతలకు మొదటి బహుమతి రూ.5000, రెండవ బహుమతి విజేతకు రూ.2500 అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రమౌలి, మీర్‌పేట్ కార్పొరేటర్ భిక్షపతిచారి, మల్లేశ్, వెంకటేశ్, మనోహర్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోల్కంపల్లిలో సంక్రాంతి క్రీడలు ప్రారంభం..

ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడల ద్వారా శరీర ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం పోల్కంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ అండాలుగిరి, ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్‌తో కలిసి పోటీలను ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు దానయ్యగౌడ్, నర్సింహ, ధన్‌రాజ్, బాలకిషన్, మొద్దు బాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, వినోద్‌రెడ్డి, బాలు, బాలకిషన్, జగదీశ్వర్‌గౌడ్, బాలయ్య, దానయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సహజం..

కడ్తాల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ క్రీడాకారులకు సూచించారు. మండల పరిధిలోని గడ్డమీదితండాలో వారం రోజులుగా కొనసాగుతున్న జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాస్‌గౌడ్.. విజేతగా నిలిచిన స్థానిక గడ్డమీదితండా జట్టుకు రూ.30 వేలు, రన్నరప్‌గా నిలచిన హర్షగూడ జట్టుకు రూ.15వేలను స్థానిక సర్పంచ్ పాండు నాయక్‌తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండునాయక్, ఉప సర్పంచ్ రమణ, నాయకులు జవహర్‌లాల్, పంత్యానాయక్, సురేశ్, రవి, కిషన్, లచ్చు, రాంజీ, మల్లేశ్, బీన్యా, కిరణ్, తులసీరాం, మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

రజక సంఘం భూమిని రక్షిస్తాం: మల్‌రెడ్డి రాంరెడ్డి



దీక్షలో భూమి పత్రాలను పరిశీలిస్తున్న మల్‌రెడ్డి రాంరెడ్డి

హయత్‌నగర్: హయత్‌నగర్‌లో రజక సంఘానికి కేటాయించిన భూమిని కొందరు ఆక్రమించుకుని జీఓ 59 కింద రెగ్యులరైజ్ చేసుకోవాలని చూస్తున్నారని, రజకుల భూమి ఆక్రమణకు గురి కాకుండా ఎంపీ రేవంత్‌రెడ్డి నిధులతో చుట్టూ ప్రహరీని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. బాగ్ హయత్‌నగర్‌లోని సర్వే నంబర్.207లో తమ భూమిని రక్షించాలని రజకులు చేస్తున్న దీక్షా శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ... 59 జీఓ ద్వారా ప్రభుత్వం రజకుల భూమిని అమ్ముకోవాలని చూస్తోందని, ఏళ్ల తరబడి రజకుల ఆధీనంలో ఉన్న ఈ భూమికి చుట్టూ ప్రహరీని నిర్మించేందుకు గతంలో రూ.5లక్షలు మంజూరైనా అధికారులు అంచనాలు ఇవ్వలేదన్నారు. రజకుల భూమిని రక్షించేందుకు కాంగ్రెస్ పూర్తి మద్దతు తెలుపుతుందని, ఎంత ఖర్చయినా ఎంపీ నిధులు ఇచ్చి ప్రహరీని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌బీనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్యాంచరణ్‌రెడ్డి, నాయకులు జైపాల్ రెడ్డి, మాతంగి యాదగిరి, సరన్న, తోకోటి కిరణ్, గడ్డం వెంకటేష్ తదితరులు ఉన్నారు.